# కాంగ్రెస్‌కు ఓటమి భయం

- 20 రోజుల్లో హైదరాబాద్‌కు పారిపోయేటోళ్లకు ..వారి చెంచాలకు ఎవరూ భయపడొద్దు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండ మండలంలో విస్తృత ప్రచారం



నల్లగొండ రూరల్ : జీకే అన్నారంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, నవంబర్ 13: కాంగ్రెస్ ఓటమి భయం పట్టుకుందని అందుకే బీఆర్‌ఎస్ శ్రేణులపై దాడులకు తెగబడుతుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీకే అన్నారం, అన్నారెడ్డిగూడెం, వెలుగుపల్లి, రసూల్‌పురం, ముషంపల్లి, తోరగల్, ఎం.దుప్పలపల్లి, జీ చెన్నారం, కొత్తపల్లి, అనంతారం గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ 20 రోజులైతే హైదరాబాద్‌కు పారిపోయేటోనికి, వారి చెంచాలకు ఎవరూ భయపడొద్దని, అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. 20 ఏండ్లుగా ఎమ్మెల్యేగా నల్లగొండను గోసపెట్టి, ఎవరికీ కనపడకుండా హైదరాబాద్‌లో దాక్కున్న వ్యక్తి ఇప్పుడు డబ్బు సంచుల మత్తులో దాడులు చేసేందుకు మాత్రమే వచ్చాడని ఆరోపించారు. దాడులు చేయడం వారికి వెన్నెతో పెట్టిన విద్య అన్నారు. సీఎం కేసీఆర్ అందరి కడుపు నింపేలా పథకాలు తెస్తుంటే కాంగ్రెస్ మాత్రం కడుపు మీద కొట్టేందుకు దాడులు చేస్తుందన్నారు.. నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగురుతుందని, సీఎం కేసీఆర్‌ను మూడో సారి అధికారంలోకి రాకుండా ఎవరూ ఆపలేరన్నారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ చీరపంకజ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు , బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, సుహాన్, బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి , పార్టీ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జిలే పల్లి పరమేశ్, మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షం,మాజీ జడ్పీటీసీ తుమ్మల రాధాలింగస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పనస శ్రీను, రోయ్య బద్రి, సర్పంచులు పందిరి సరితాజాన్‌రెడ్డి, బోధనపు సరస్వతీ వెంకట్‌రెడ్డి, ఆండాలు, నాగయ్య, పద్మావతి, వీరమణి, ఐతగోని విజయ్ , విమలమ్మ, విజయారెడ్డి, కేథారి, రవి, శంకర్ పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : జీకే అన్నారంలో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## ఏఐఎంఐఎం సంపూర్ణ మద్దతు

నల్లగొండ: ఎమ్మెల్సీ మీర్జా రహమతుల్లా బేగ్ ఆధ్వర్యంలో ఏఐఎంఐఎం నల్లగొండ అధ్యక్షుడు మహమ్మద్ రజియోద్దీన్, ఎంఐఎం నాయకులు రఫీద్దీన్ హాజీ, గౌస్ మహమ్మద్ మల్లిక్ సిరాజుద్దీన్ షఫీ ముదిసర్, షరీఫ్ ఖాన్ సమీరుద్దీన్ లుక్మాన్ ప్రతినిధి బృందం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ నల్లగొండ అభివృద్ధికి సహకరించాలని వారి ని కోరారు. తనకు మద్దతు తెలిపిన ఎమ్మె ల్సీ, ఎంఐఎం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన కనగల్ మండలం జి. యెడవల్లి నాయకులతో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ సిటీ: కనగల్ మండలం జీ.యెడవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 50 మంది కాంగ్రెస్‌కు రాజీనామా ఆవుల నరేందర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీ ఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్, ఎంపీటీసీ జగత్, సర్పంచ్ మారయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు భూపతి పాల్గొన్నారు.

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎస్‌కే అమీర్ నాయకత్వంలో సయ్యద్ మతీన్, నయబ్, రఫీ, ఇమ్రాన్, మీన్హాజ్‌లతో పాటు శుక్రవారం పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నూరొద్దిన్ ఉన్నారు

## దళితులను విస్మరించిన కోమటిరెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదు : దళిత సంఘం నాయకులు



విలేకరులతో మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

నీలగిరి,నవంబర్ 13 : 20 ఏండ్లు నల్లగొండ ఎమ్మెల్యేగా, ఒక్కసారి మంత్రిగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దళితులను విస్మరించాడని మళ్లీ దళితుల ఓట్లు అడిగే నైతిక అర్హత ఆయనకు లేదని దళిత సంఘాల నాయకులు విమర్శించారు. స్థానిక జడ్పీ అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోమటిరెడ్డి 20 ఏండ్లలో దళితులు, దళిత నిరుద్యోగ యువత అభివృద్ధికి ఏమి లేదని మరోసారి వారిని మోసం చేసేందుకు ఓట్ల కోసం వస్తున్నాడని అన్నారు. సంక్షేమం, సాయం అందించని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కోమటిరెడ్డిని నమ్ముకుని తన గెలుపు కోసం అహర్నిశ లు పనిచేసిన కార్యకర్తలను ఎదుగనీయకుండా రాజకీయంగా అణిచివేశారన్నారు. దళితులను కరివేపాకు మాదిరి వాడుకున్న కోమటిరెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరిక వెంకటేశ్వర్లు, జర్నలిస్టు మీసాల నరహరి,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చింతపల్లి లింగమయ్య, పలు దళిత సంఘాల నాయకులు తరి ధర్మయ్య, జి.జయచందర్, మక్క నర్సింహ, చింతపల్లి బాబురావు, గండమల్ల శ్రీనివాస్ ఉన్నారు.

## నల్లగొండలో 3 నామినేషన్ల తిరస్కరణ

- రేపటి వరకు ఉపసంహరణకు గడువు

నల్లగొండ, నవంబర్ 13 : సాధారణ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 10న ముగియగా సోమవారం నిర్వహించిన నామినేషన్ల పరిశీలనలో నల్లగొండ నియోజకవర్గంలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. జన శంఖారావం నుంచి నామినేషన్ వేసిన జనగాం అంజయ్యతో పాటు స్వత ంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన గులామ్ సుభాని, కందిమల్ల నరేందర్ రెడ్డి నామినేషన్లు తిరస్కరణకు గురికాగా మిగిలిన 36 మంది అభ్యర్థుల నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంగీకరించారు. అయితే ఈ నామినేషన్లు సోమవార స్రూటిని జరగ్గా ఈ నెల 15న ఉపసంహరణ చేపట్టి అదే రోజు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి బీ ఫామ్‌లు ఇచ్చిన వారికి అవే గుర్తులు కేటాయించనుండగా స్వ ంత్ర అభ్యర్థులకు మాత్రం ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఎంపిక చేసిన గుర్తులు కేటాయించనున్నారు.

## నేడు డైట్‌లో కళా ఉత్సవ్

రామగిరి, నవంబర్ 13: నేడు బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్లగొండలోని డైట్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలను నిర్వహించనున్నట్లు డీఈఓ బి.భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని యజమాన్యాల పరిధిలోని 8 నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పోటీల్లో పాల్గొన వచ్చని పేర్కొన్నారు. 10 అంశాల్లో జరిగే పోటీల్లో జిల్లా స్థాయి విజేతలను రాష్ట్ర స్థాయి పంపిస్తామన్నారు.

జాతీయ స్థాయి విజేతలకు ప్రథమ బహుమతి రూ. 25 వేలు, ద్వితీయ బహుమతి రూ. 20వేలు, తృతీయ బహుమతి రూ.15వేలు అందజేస్తారని పేర్కొన్నారు. అని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా తమ పిల్లలను గైడ్ టీచర్ పర్యవేక్షణలో పోటీలకు పంపించాలని సూచించారు.

## 'సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి'



సిలార్‌మియాగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తిప్పర్తి , నవంబర్ 13 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఆ పార్టీని గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఎర్రమాద నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కట్ట సూర్యప్రకాశ్ రెడ్డి, సత్యనారాయణ, కట్టలింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదులు, జల్లేల రవి పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం: ఎంపీపీ కరీంపాషా



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎంపీపీ కరీంపాషా

నల్లగొండ సిటీ, నవంబరు 13 : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కనగల్ ఎంపీపీ కరీంపాషా అన్నారు. సోమవారం మండలంలోని జంగమయ్యగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన తర్వాతే మండల అభివృద్ధి చెందిదని ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు మురుగు కాల్వలు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీశ్, బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంజిబాబు యాదవ్ ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరికలు

మండలంలోని తేలకంటిగూడెం గ్రామానికి చెందిన 80 మంది కాంగ్రెస్ కుటుంబాలు సోమవారం ఆపార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎంపీపీ కరీంపాషా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుంచి పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు బైరగోని వెంకన్నగౌడ్, గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు టంగుటూరి శ్రీనివాస్ గౌడ్, నక్క ఉపేందర్, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు బుర్రి శ్రీమన్‌కుమార్, వార్డు సభ్యులు సంపగి గోపాల్, దేశిడి రేణుక, నాగయ్య గౌడ్, యాదయ్య, సతీశ్ ఉన్నారు.